అంతర్జాతీయ యోగా దినోత్సవం

జూబ్లీహిల్స్, జూన్22 : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీకి చెందిన పోలీస్ యూనిట్లు, మూడు జిల్లాల్లో ఉన్న 11 స్పెషల్ పోలీస్ బెటాలియన్లలో, కేంద్ర రిజర్వ్ బలగాలకు చెందిన మూడు యూనిట్లలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. అంబర్‌పేట్ పోలీస్ యూనిట్లో 800 మంది పోలీసు ఉద్యోగులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి పాల్గొన్నారు. హకీంపేట్‌లోని వైమానిక దళంలో 100 మంది ఉద్యోగులు సహా మూడు సైనిక దళ యూనిట్లలో కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకులు యోగాభ్యాసం నిర్వహింపజేశారు. తెలంగాణ హైకోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, సహ న్యాయమూర్తులు, హైకోర్టు ఉద్యోగులు ఈ కార్యక్రమాలో భాగస్వాములయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా 100 ప్రాంతాల్లో 200 మందికిపైగా శిక్షకులు, కార్యకర్తలతో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో 60 వేలమందికిపైగా యోగా సాధకులు, ఔత్సాహికులు పాల్గొన్నారు.

నీట్‌ను రద్దు చేయాలి

కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యంతోనే లీకేజీ..

అవకతవకలపై విచారణ జరిపించి.. రద్దు చేయాలి

నిరసనగా కేంద్రమంత్రి ఇంటి ముట్టడి..

విద్యార్థుల సంఘాల ఆందోళన.. రాస్తారోకో

ఉస్మానియా యూనివర్సిటీ/ కాచిగూడ, జూన్ 22: నీట్ పరీక్ష లీకేజీపై విద్యార్థి సంఘాలతోపాటు పలువురు నేతలు బగ్గమన్నారు. పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. శనివారం నగరంలో రాస్తారోకోలు నిర్వహించి.. నిరసనలు, ర్యాలీలు, ధర్నా చేపట్టారు.. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

- నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ నిరాహార దీక్షకు దిగారు. ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ ఎదుట దీక్షకు దిగిన ఆయనకు ఓయూ అధ్యాపకులు ప్రొఫెసర్ కాసిం, డాక్టర్ కొండా నాగేశ్వర్‌రావు నిమ్మరసం అందించి, దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.. నీట్ ఫలితాలు విడుదలై నేటికి 18 రోజులు గడుస్తున్నా కేంద్రప్రభుత్వం లీకేజీకి పాల్పడిన దోషులను శిక్షించడంలో విఫలమైందని ఆరోపించారు. కేంద్రప్రభుత్వ వైఖరితో దేశంలో 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ అంధకారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ అవకతవకల్లో బీజేపీ ఎంపీల హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష నిర్వహణను ఎన్టీఏ నుంచి సీబీఎస్‌కు అప్పగించాలన్నారు. దీక్షలో నెల్లి సత్య, వినయ్, సాయిగౌడ్, సుమన్‌గౌడ్, మోతీలాల్‌నాయక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.
- నీట్ పరీక్ష అవకతవకలపై విచారణ జరిపించి.. రద్దు చేయాలని కోరుతూ.. ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీవైఎల్, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్, వీజేఎస్ విద్యార్థి సంఘాలు బర్కత్‌పురలోని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇంటిని ముట్టడించారు. కాచిగూడ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి నేతృత్వంలో వివిధ సంఘాల విద్యార్థులను అరెస్ట్ చేసి, వివిధ పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు.
- నీట్ పరీక్ష లీకేజీలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యంతోనే నీట్ లీకేజీలు జరిగాయని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు. నీట్ పరీక్ష లీకేజీ, అవకతవకలపై విచారణ జరిపి, ఎన్‌టీఏను రద్దు చేయాలని కోరుతూ వివిధ బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆయన.. బర్కత్‌పుర సర్కిల్‌లో విద్యార్థులతో ధర్నాతో పాటు ర్యాలీని నిర్వహించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేసి,లీకేజీలకు కారణమైన దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. జాతీయ కన్వీనర్ కృష్ణ, జాతీయ ఉపాధ్యక్షుడు సత్యం, వెంకటేశ్, రాజేందర్, నందగోపాల్, అనంతయ్య, రామకృష్ణ, సురేశ్ పాల్గొన్నారు.

నీట్ పరీక్ష లీకేజీపై విచారణ జరిపి,ఎన్‌టీఏను రద్దు చేయాలని కోరుతూ బర్కత్‌పుర సర్కిల్‌లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, విద్యార్థులు

భారతీయ నూతన నేర చట్టాలపై శిక్షణ

సిటీబ్యూరో, జూన్ 22 (నమస్తే తెలంగాణ) : భారతీయ నూతన నేర చట్టాలపై తెలంగాణలోని న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పా జంక్షన్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో రెండు రోజుల సదస్సును ఏర్పాటు చేయగా.. శనివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయనతోపాటు జస్టిస్ సామ్ కోషి, తెలంగాణ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైర్మన్ నరసింహారెడ్డి, తెలంగాణ జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ డా. ఎం రాజేందర్‌తోపాటు పలువురు ప్రముఖ న్యాయవాదులు పాల్గొన్నారు. జులై 1 నుంచి అమలులోకి రానున్న భారతీయ నేర చట్టాలపై అవగాహన కల్పించేలా నిర్వహించిన ఈ రెండ్రోజుల సదస్సు న్యాయవాదులకు ఎంతగానో తోడ్పడుతుందని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. పాత, నూతన చట్టాల మధ్య తేడాలను తెలుసుకునేందుకు యువ న్యాయవాదులు రెండింటిని చదవడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు.

పోస్టు కార్డుల ఉద్యమానికి శ్రీకారం

ఎల్బీనగర్, జూన్ 22: బ్రాహ్మణ పేద విద్యార్థుల విదేశీ విద్య కోసం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో వివేకానంద విదేశీ విద్యా పథకం ద్వారా మంజూరై ఆరు మాసాలు కావస్తున్నా నిధులు విడుదల కాకపోవడంతో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో పేద విదేశీ విద్యాబాధితుల ఆవేదన పేరుతో పోస్టు కార్డుల ఉద్యమానికి శ్రీకారంచుట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అడ్రెస్ చేస్తూ ఈ పోస్టుకార్డుల ఉద్యమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం దిల్‌సుఖ్‌నగర్‌లో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిచెర్ల నాగేశ్వర సిద్ధాంతిల ఆధ్వర్యంలో పోస్టు కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్‌రావు, అనురాధ, నాగరాజు, పవన్, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ భగాయత్‌లో పోకిరీల ఆగడాలు!

ప్రేమజంటకు బెదిరింపులు.. బ్లాక్‌మెయిల్

విధుల పట్ల నిర్లక్ష్యం చేశారని ఎస్సైపై బదిలీ వేటు

ఉప్పల్, జూన్ 22 : ఉప్పల్ భగాయత్‌లో పోకిరీల ఆగడాలు శృతిమించుతున్నాయి. భగాయత్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందింది. దీంతో ప్రజల తాకిడి పెరిగింది. అయితే.. నిర్మానుష్య ప్రదేశాలు ఉండటంతో కొంతమందికి అడ్డాగా మారింది. రాత్రి సమయంలో ప్రేమికులు ఉప్పల్ భగాయత్ ప్రాంతానికి వస్తుండగా.. పోకిరీ గ్యాంగ్‌లు వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఉప్పల్‌లో జూన్ 15న రాత్రి కల్యాణపురికి చెందిన ఆదర్శ్ తన స్నేహితురాలితో కలిసి భగాయత్ ప్రాంతానికి కారులో వెళ్లాడు. అయితే ఆ ప్రాంతంలో శేషాపళి, అమరేందర్, ఉదయ్, మారుతి, సాయిచరణ్‌లు.. వారు సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలు తీసి.. ఆదర్శ్ ఫోన్ నంబర్‌ను తీసుకొని వెళ్లారు. ఆ తర్వాత డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేయడంతో 16న ఆదర్శ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. 19న ఫిర్యాదుదారులు, నిందితుల మధ్య రాజీ జరిగినట్లు తెలుస్తుంది. విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో విధుల పట్ల నిర్లక్ష్యం, రూ.3 లక్షల డబ్బుల డిమాండ్ ఆరోపణల నేపథ్యంలో ఎస్సై శంకర్‌ను డీసీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ, బదిలీ చేశారు. నిందితుల నుంచి ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయలేదని, తనకు ఎలాంటి సంబంధంలేదని ఎస్సై విచారణలో తెలిపినట్లు సమాచారం.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కాటేదాన్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యవర్గం..

కేంద్రంలోని బీజేపీని వ్యతిరేకిస్తూ కాటేదాన్ చౌరస్తాలో రాస్తారోకో..

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 22: దేశానికి మణిహారంగా ఉన్న సింగరేణి సంస్థను దివాలా తీయించే విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం పాట ప్రారంభించిందని, బొగ్గు బ్లాకులను నేరుగా సింగరేణికే కేటాయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్‌లు కోరారు. సింగరేణి బ్లాకుల వేలాన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కాటేదాన్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ప్లకార్డులు చేపట్టి, నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి.. హైదరాబాద్‌లోనే వేలం ప్రక్రియ ప్రారంభించడం ఆందోళనకరంగా ఉందన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొనడం ఆశ్చర్యకరమన్నారు. ఒక వైపు బొగ్గు బ్లాకును వేలం వేస్తూ, మరొకవైపు సింగరేణిని ప్రైవేటీకరించబోమని మంత్రి కిషన్‌రెడ్డి బుకాయిస్తున్నారన్నారు. తక్షణమే వేలంపాట రద్దు చేయాలని, సింగరేణికే బొగ్గు బ్లాకులు అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కవిత, ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, సాయిబాబా, సలహాదారులు ఎస్.రామ్మోహన్ రావు, అలీ దేవేందర్, వీరయ్య, జె.వెంటయ్య, బుట్టి బాలరాజు, నర్సింహా, బుగ్గ రాములు, ఎల్లేశ్, కాటేదాన్ క్లస్టర్ నాయకులు వెంకటేశ్ గౌడ్, బాలరాజ్, జాంగిర్, సచిన్, ప్రవీణ్, శశికాంత్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ చోరీకి వచ్చి.. మృత్యువాత

మెహిదీపట్నం జూన్ 22: సెల్‌ఫోన్ చోరీకి వచ్చిన ఓ యువకుడిని.. భవన నిర్మాణ కూలీలు పట్టుకుని కొట్టగా అతను చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ ఉదయ్‌కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మెహిదీపట్నం సంతోష్‌నగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన షన్వర్ షేక్, సలీం షేక్‌లు ఆరునెలలుగా కూలీలుగా పనిచేస్తున్నారు. శనివారం తెల్లవారుజామున వీరు నిద్రపోతుండగా మాసాబ్‌ట్యాంక్, అహ్మద్‌నగర్ ఫస్ట్‌లాన్సర్‌కు చెందిన సమీర్ సెల్‌ఫోన్ చోరీ చేసి తీసుకెళ్తున్నాడు. గమనించిన షన్వర్ షేక్ అతడిని పట్టుకునే క్రమంలో దొంగ కత్తితో దాడికి యత్నించాడు. వెంటనే తేరుకున్న వారిద్దరు దొంగనుంచి కత్తి లాక్కోని.. అతడి తలపై కొట్టి.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి గాయాలకు గురైన సమీర్‌ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా.. ఆత్మరక్షణ కోసం ధైర్యం చూపిన వారిద్దరిని డీసీపీ అభినందించారు. కాగా.. సాయంత్రం వరకు మృతుడి వివరాలు పోలీసులకు తెలియలేదు. అతడి ఫొటోను సోషల్‌మీడియాలో వేయడమే కాకుండా, ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో చూపుతూ విచారణ చేపట్టగా అహ్మద్‌నగర్ ఫస్ట్‌లాన్సర్‌లో స్థానికులు అతడిని సమీర్‌గా గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జోస్ ఆలుక్కాస్‌లో ఆభరణాల తరుగుపై 50% తగ్గింపు

జూబ్లీహిల్స్, జూన్ 22 : జోస్ ఆలుక్కాస్ 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బంగారు ఆభరణాల తరుగుపై 50 శాతం తగ్గింపు ఆఫర్‌ను అందిస్తున్నట్లు సంస్థ వైర్మన్ జోస్ ఆలుక్కా తెలిపారు. వినియోగదారుల కోసం తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల్లో పరిమితకాలం ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాటినం ఆభరణాలపై 7 శాతం, వజ్రాలపై 20 శాతం తగ్గింపులను కూడా జోస్ ఆలుక్కాస్ ఆఫర్‌లు అందిస్తుంది. వినియోగదారులు తమ పాత బంగారాన్ని హెచ్‌యూఐడీ హాల్ మార్క్ కలిగిన బంగారు ఆభరణాలతో మార్చుకోవడానికి, అదనపు లాభాలను ఆస్వాదించడానికి కూడా అవకాశం కల్పిస్తున్నారు. బంగారు ఆభరణాల తరుగు చార్జీల మీద ఫ్లాట్ 50 శాతం తగ్గింపు ఆఫర్‌తో పాటు బక్రీద్ వేడుకల సందర్భంగా మెహఫిల్ కలెక్షన్‌లు జోస్ ఆలుక్కాస్ షో రూమ్‌లకు అదనపు ఆకర్షణలను జోడించిందని తెలిపారు.

మొబైల్ గోల్డ్ కొనుగోలు వాహన సేవలు..

సిటీబ్యూరో, జూన్ 22 (నమస్తే తెలంగాణ) : 'వాల్యూ గోల్డ్' తమ వినియోగదారుల కోసం తెలంగాణలోనే మొదటిసారిగా మొబైల్ గోల్డ్ కొనుగోళ్ల వాహన సేవలను ప్రారంభించింది. ఈ సేవలను ప్రముఖ యాంకర్ అనసూయ భరద్వాజ్, యూట్యూబ్ ఇన్‌ఫ్లూయెన్సర్స్ శనివారం సారథీ స్టూడియోలో ప్రారంభించారు. 1901 నుంచి వినియోగదారుల అభిమానాన్ని చూరగొంటున్న ఈ సంస్థ నిజాయితీ, నమ్మకమే లక్ష్యంగా వ్యాపారం కొనసాగిస్తుంది. కూకట్‌పల్లి, బంజారాహిల్స్, సికింద్రాబాద్, ఉప్పల్, చింతల్‌లో 5వ శాఖను ప్రారంభించినట్టు డైరెక్టర్ అభిషేక్ చంద తెలిపారు. బంగారాన్ని పరీక్షించి అనువైన ధరను కస్టమర్లకు అందిస్తామని అన్నారు. కేవలం మూడు స్టెప్పులతో బంగారంపై నగదును పొందొచ్చని చెప్పారు. కాగా, ఈనెల 24 నుంచి 27 వరకు కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్‌లో, ఈనెల 28-29 పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, జులై 1-3 వరకు హుజూరాబాద్‌లోని ప్రభుత్వ స్కూల్‌లో, జులై 4 నుంచి 5 వరకు సిరిసిల్లలోని ప్రభుత్వ కాలేజీలో, జులై 6-8 వరకు సిద్దిపేటలోని మున్నూరుకాపు సంక్షేమ సంఘంలో మొబైల్ గోల్డ్ వాహన సేవలు అందిస్తామని తెలిపారు.

స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీఏ అధికారులు

మీ చేతుల్లోనే.. రేపటి భవిష్యత్

సిటీబ్యూరో, జూన్ 22 (నమస్తే తెలంగాణ) : పిల్లల ప్రాణాలకు బస్సు డ్రైవర్లే శ్రీ రామ రక్ష అని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేశ్ తెలిపారు. 'మీ చేతుల్లో రేపటి భవిష్యత్ ఉన్నద'ని చెప్పారు. ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో జేటీసీ సి. రమేశ్ అధ్వర్యంలో 100 మంది వివిధ స్కూల్ డ్రైవర్లకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓలు పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్ రావు, ఎంవీఐలు సత్యనారాయణ, సురేశ్ రెడ్డి, నరేందర్‌నాయక్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి సర్వే

సిటీబ్యూరో: రక్షణ, రెవెన్యూ శాఖ భూముల సరిహద్దులకు సంబంధించిన సమస్యలను ఉమ్మడి సర్వే నిర్వహించి త్వరగా పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సికింద్రాబాద్‌లోని కంటోన్మెంట్ బోర్డు కార్యాలయ సమావేశం మందిరంలో శనివారం సంబంధిత అధికారులతో భూ సమస్యల అంశాలపై సమావేశం జరిగింది. అందులో సంయుక్త సర్వేలు, సరిహద్దు నిర్ణయాలు, రక్షణ భూ ఆక్రమణలు, అలాట్‌మెంట్, రెగ్యులేషన్, కేటాయింపు కేసులు తదితర అంశాలపై చర్చించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★UNIVERSAL COLLEGE OF ASTROLOGY,Hyderabad (Estd. 1986), Founder President Jyotisha Guruji Late Sri P.V.K. Punneswara Rao - 43rd Batch of Astrology Classes for Beginners 'Jyothisha Praveena' (KP) and Advanced Course, (3rd year) 'Jyothisha Siromani'. Sunday Classes commence from 16th June, 2024 at Chikkadpally. Contact: 8500118609/ 9908005588 / 9246506453. NT-97551

★మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ।। జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999. NT-334210

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం।। గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-333884

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సల్ఫస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-334214

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

GRE/IELTS - హోంట్యూషన్స్

★అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థులకు వారి ఇంటి వద్దనే SAT/GRE/IELTS కోచింగ్ - 30 సం।।ల అనుభవం కలిగిన ట్రైనర్‌చే ఇంగ్లీష్ & మ్యాథ్స్ చెప్పబడును. Abroad Avenues. Ph: 7337553535. NT-333702

HOME TUITIONS

★Walk-in-Interview for Home Tutors, School Teachers, Lecturers all Subjects @ Uppal Zone, Part Time/Full Time. DESU Educational Academy. 9701004500. NT-339521

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

SERVICES

★కోర్టు కేసులతో బాధపడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. (Party in Person) మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd., ఫోన్: 7893011777, 7702771626. NT-334242

OLD AGE HOME

★కొత్తగా స్థాపించిన హోమ్‌లో వృద్ధులు, వృద్ధ దంపతులు, బెడ్ పేషెంట్లకు భోజనం + వసతి, మెడికల్ రీఇంబుల్ రేట్లతో సర్వీస్ చేయబడును. అతిథి సీనియర్ సిటిజన్స్ హోమ్, మూసారాంబాగ్. Ph: 9550012955. NT-333897

★ఒమేగా హోంకేర్: వంట/ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం।। చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-327737

PLOT FOR SALE

★లోబడ్జెట్ ఫాంప్లాట్లు యాదాద్రి 5K, కడ్తాల్ 5K, ఇబ్రహీంపట్నం 7K, HMDA ప్లాట్లు బటర్‌పై సిటీ 7K, కడ్తాల్ 6 లైన్స్ రోడ్ 13K, మల్కాపూర్ సెజ్ 17K, ఫాంప్లాట్ 7K. 9133226322, 9030687987. NT-326001

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేర హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★బీబీనగర్ స్వర్ణగిరి టెంపుల్ దగ్గర ఫాం సైట్ 121, 242 గజాల ప్లాట్లు మరియు భువనగిరి, యాదగిరిగుట్టలో HMDA/DTCP ప్లాట్లు కలవు. Ph: 8639201611, 9849370812. NT-334247

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★కేసర బొమ్మలరామారం, HMDA లిమిట్స్‌లో గే।।కే।। పుల్ డెవలప్‌మెంట్స్, 4 లైన్స్ రోడ్‌కు దగ్గరలో ప్లాట్స్ కలవు. Rs. 5,499/- per Sq.yd. Ph: 8121643053. NT-334239

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-333886

★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara Collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

LAND FOR SALE

★3.28 Acres Agriculture Land for Sale with Bore within HMDA Limits at Pothulaboguda, Shivampet Mandal, Near Toopran. Call: 9848009997. NT-325915

FLAT FOR SALE

★Prime Location Near BHEL New Apartments Lake View Gated Community, HMDA with RERA Approved 1335 Sft. 2BHK, Luxury Amenities, Offer Price: 3,999/- Sft. Call: 9705233543, 9177370870. NT-1938

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd., New 2 & 3BHK, 1000-1550 Sft. @ 5500 Per Sft., Gym, Party area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-333809

★Flat No. 502, 2BHK, 1219 Sft., E/F, NCD Vivanta, Opp. Vijetha Super Market, Mokila. Ph: 8297565101. NT-333659

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-333892

HOUSE FOR SALE



★Alwal Old, Urgent Sale @ 65 Lakh only, 244/Sq.yds., E/F, 2BHK Independent Old House with Car Parking, Pillar Construction, 30 Ft. Roads, Well Developed Colony. Ph: 9705250429 / 7893597609. NT-97708

★Mettuguda, Near Metro Station, Indp. House 130 yds., G+1, G Flr.- 3BHK, 1st Flr.; 1BHK-2, W/F Rent: 28K (PM), Price: 1.12 Cr. (Neg). Ph: 9603512555, 9182278050. NT-334145

★Triplex Villas @ Kompally, just 100m away from Main Road, BUA 3200 Sft., Ground + 2 + Pent House, 4BHK, Home Theater, Gym, 2 Car Parkings: 7989823139, 9866809090. NT-327849

★వరంగల్ హైవే @ ఆలేరు టౌన్‌కి అతి సమీపంలో DTCP అప్రూవ్డ్ TLp No. 232/2022/H కేవలం @ 17.90 లక్షలకే indp ఇల్లు కట్టుకోవడానికి అనుకూలమైన స్థలం. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9030751733. NT-333878

FOR SALE

★తక్కువగా ఉపయోగించిన రెస్టారెంట్ S.S. కిచెన్ స్టఫ్: సింగిల్, డబుల్, ట్రిపుల్ బర్నర్, వర్క్ టేబుల్, డక్ట్, S.S. హుడ్ ఫిల్టర్స్‌తో, 5Hp మోటార్, వెట్ గ్రైండర్, ఫర్నిచర్ మొదలగునవి సేల్